పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు


యలమంచిలి రూరల్: జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో రంగవల్లులు తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయినులు


యలమంచిలి రూరల్: జంపపాలెం హైస్కూల్‌లో సంక్రాంతి సంబరాల్లో విద్యార్థుల సందడి


ఎస్.రాయవరం: ధర్మవరం అగ్రహారంలో భోగి మంటల వద్ద విద్యార్థుల సందడి


ఎస్.రాయవరం: సంప్రదాయ వస్త్రధారణలో గుర్రాజుపేట పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు


పాయకరావుపేట: ఎస్.నర్సాపురం పాఠశాలలో సంప్రదాయ దుస్తుల్లో ఉపాధ్యాయులు, తదితరులు


పాయకరావుపేట: పెరాంభద్రపురం హైస్కూల్‌లో సంక్రాంతి సంబరాలు


కోటవురట్ల: కొడవటిపూడి ఎంపీయూపీ స్కూల్‌లో సంక్రాంతి వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు


కోటవురట్ల: రాజుపేట ఎంపీయూపీ స్కూల్‌లో రంగవల్లికలతో వేడుక చేస్తున్న విద్యార్థులు

సర్కారు బడులకు సంక్రాంతి ముందే వచ్చేసింది. సంక్రాంతి వేడుకలతో బడులు పండగ శోభను సంతరించుకున్నాయి. రంగవల్లికలు, గొబ్బెమ్మలు, పతంగులు, పట్టుచీరల వయ్యారాలు, పంచెకట్టుల పెద్దరికాలు, కుర్రకారు సరదాలు, హరిదాసుల కీర్తనలు, భోగిమంటల వెచ్చదనం ఒకటేమిటి సంక్రాంతి అంటే ఇదేరా అన్నట్టుగా వేడుకలు జరిపారు. విభిన్న వస్త్రధారణలతో విద్యార్థులు సందడి చేశారు. భోగి మంటల్లో చలికాగారు. కోలాటంతో చిందులేశారు. పతంగులు ఎగురవేసి కేరింతలు కొట్టారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు సంప్రదాయ వస్త్రాలు ధరించి ఆకట్టుకున్నారు. ఎటుచూసినా రంగురంగుల హరివిల్లులా ఆహ్లాదకర వాతావరణం కనివిందు చేసింది.

– యలమంచిలి రూరల్/కోటవురట్ల/ఎస్.రాయవరం/పాయకరావుపేట

పెదపాడులో డీఎస్పీ పర్యటన

అచ్యుతాపురం: అట్రాసిటీ కేసు దర్యాప్తులో భాగంగా పెదపాడు ఎస్సీ కాలనీలో డీఎస్పీ సత్యనారాయణ గురువారం పర్యటించారు. కాలనీకి చెందిన జి.సూరిబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయన కాలనీలో వివరాలు సేకరించారు. వాస్తవాలు సేకరించిన అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని డీఎస్పీ తెలిపారు.

వైకుంఠ ఏకాదశికి ఆలయాల ముస్తాబు

పాయకరావుపేట : ముక్కోటి ఏకాదశికి ఆలయాలు ముస్తాబయ్యాయి. శుక్రవారం స్వామివారి ఉత్తర ద్వార దర్శనం కోసం పాండురంగస్వామి దేవస్థానం, రాజుగారిబీడులోని వేంకటేశ్వరస్వామి ఆలయం, మంగవరం, పాల్తేరు, రాజగోపాలపురంలోని వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో ఏర్పాట్లు చేశారు.

అక్రమ అరెస్టులపై సీపీఎం నిరసన

అచ్యుతాపురం: ఉత్తరాంధ్రకు కూటమి ప్రభుత్వం ద్రోహం చేసిందని, ఇది ప్రధాని మోదీ పర్యటనలో తేటతెల్లమైందని వామపక్ష నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో చేసిన అక్రమ అరెస్టులను నిరసిస్తూ అచ్యుతాపురం జంక్షన్‌లో సీపీఎం ఆధ్వర్యంలో గురువారం నాయకులు ఆందోళన చేశారు. అక్రమ అరెస్టులు, గృహ నిర్బంధాలు, లాఠీ ఛార్జీలు చేయడం దారుణమన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం కనీసం ప్రకటన చేయకపోవడం అన్యాయమన్నారు. ఇది మిట్టల్‌కు విశాఖ స్టీల్‌ను కట్టబెట్టే కుటిల ప్రయత్నాలేనని వారు ఆరోపించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వ్యతిరేకించిన బల్క్ డ్రగ్ పార్కుకు ఇప్పుడు అవే పార్టీలు శంకుస్థాపన చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సోమునాయుడు, తట్బా రాజు, గణేశ్, వెంకట్, అప్పలకొండ, తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి


మాట్లాడుతున్న రాంబిల్లి సీఐ నరసింగరావు

రాంబిల్లి(యలమంచిలి): మత్తు పదార్థాలకు యువత, విద్యార్థులు దూరంగా ఉండాలని రాంబిల్లి సీఐ సిహెచ్. నరసింగరావు సూచించారు. గురువారం రాంబిల్లి మండలం వాడనర్సాపురం గ్రామం ప్రాథమిక పాఠశాలలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మత్తుకు బానిసై జీవితాలు నాశనం చేసుకోవద్దన్నారు. ప్రతి విద్యార్థి పోటీతత్వం అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కారే రామారావు, మాజీ సర్పంచ్ సిహెచ్.యర్రయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

14న మునగపాకలో జిల్లా స్థాయి ఎడ్ల బళ్ల పోటీలు

మునగపాక: సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఈ నెల 14న మునగపాక బైపాస్ రోడ్డులో జిల్లా స్థాయి ఎడ్ల బళ్ల పోటీలతో పాటు గుర్రపు పందేలు నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ దాడి అప్పలనాయుడు తెలిపారు. ఈ మేరకు ఇందుకు సంబంధించిన స్థలాన్ని స్థానికులతో కలిసి ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ రైతులు, గౌరీయూత్, సంతబయిల యూత్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ పోటీలు జరుగుతాయన్నారు. మరిన్ని వివరాలకు 9666682625 ఫోన్ నంబరులో సంప్రదించాలని ఆయన కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రాంబిల్లి(యలమంచిలి):విద్యుత్ నిర్వహణ పనుల్లో భాగంగా శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని అనకాపల్లి డివిజనల్ ఇంజినీర్ రాజశేఖర్ గురువారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. రాంబిల్లి మండలంలోని కొత్తూరు, గోకివాడ, మూల కొత్తూరు, మూలజంప గ్రామాల్లో విద్యుత్ ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఎస్.రాయవరం: కొరుప్రోలు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతుల నిమిత్తం శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని అనకాపల్లి ఈఈ రాజశేఖర్ తెలిపారు. సోమిదేవపల్లి, పెనుగొల్లు, గెడ్డపాలెం, ధర్మవరం గ్రామాల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు.

అభివృద్ధి పథాన యలమంచిలి పరిశ్రమల హబ్‌గా అచ్యుతాపురం


అచ్యుతాపురం ఏపీఐఐసీ కార్యాలయం

అచ్యుతాపురం: ఒకప్పుడు అంతంత మాత్రంగా ఉండే యలమంచిలి నియోజకవర్గం.. ఇప్పుడు ఉమ్మడి విశాఖ జిల్లాలోనే కాదు రాష్ట్ర స్థాయిలోనే ప్రాధాన్యతను సంతరించుకుంది. సముద్ర తీరాన ఉన్న ఈ నియోజకవర్గం పరిశ్రమల హబ్‌గా మారింది. అటు యలమంచిలి మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ అయి యలమంచిలి మండలం అభివృద్ధి పథాన నడుస్తూ ఉంటే, అచ్యుతాపురం, రాంబిల్లి మండలాల్లో అచ్యుతాపురం సెజ్ అంతర్జాతీయ స్థాయి పరిశ్రమలకు కేంద్ర బిందువైంది. ఒకప్పుడు బ్రాండెక్స్ అపెరల్ సిటీ ఏర్పాటు అయితే.. ఇప్పుడు నేవల్ బేస్, బార్క్, తాజాగా హరిత హైడ్రోజన్ ఎన్‌టీపీసీ పవర్ ప్లాంట్ ఏర్పాటుతో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. ఫార్మా కంపెనీలు, ఏసియన్ పెయింట్, యకోహమా టైర్ల కర్మాగారం, మధ్య, చిన్న తరహా పరిశ్రమలతో కీలక ప్రాంతంగా మారింది. తలసరి ఆదాయంలో రాష్ట్రంలోనే రెండో స్థానం ఉన్న మండలంగా పేరొంది. దీంతో ఈ ప్రాంతంలో ప్రజల జీవన శైలిలో మార్పులొచ్చాయి. సముద్ర తీరాన నిర్మించనున్న పూడిమడక ఫిషింగ్ హార్బర్ మత్స్యకారులకు వెలుగులు ఇవ్వనుంది. యలమంచిలిలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఈ ప్రాంతానికే వన్నెతెచ్చింది. ఏటికొప్పాక లక్క బొమ్మల తయారీ కేంద్రాలు, యలమంచిలి హాకీ క్లబ్‌లో క్రీడాకారుల రాణింపు, అధునాతన హంగులతో రూపుదిద్దుకున్న యలమంచిలి ఆస్పత్రి, రాంబిల్లిలో పంచదార్ల క్షేత్రం, అచ్యుతాపురం పరిసరాల్లో కార్పొరేట్ తరహా రియల్ వెంచర్లు పట్టణీకరణకు సాక్ష్యంగా నిలుస్తున్నాయి. జిల్లా నలుమూలల నుంచి ఉపాధి కోసం యువకులు, బ్రాండెక్స్ మహిళలు, పొరుగు రాష్ట్రాల కార్మికులు, విదేశాలకు చెందిన సాంకేతిక నిపుణులకు ఆవాసాలు అవసరమయ్యాయి. ఆ మేరకు ప్రైవేట్ విద్యాసంస్థలు, ఆస్పత్రులు, అధునాతన వసతులతో హోటళ్లు, ఫుడ్ కోర్టులతో ఈ ప్రాంతం రూపురేఖలు మారిపోయాయి. తంతడి, సీతపాలెం బీచ్‌లు, పూడిమడక లైట్ హౌస్, కొండకర్ల ఆవ అందాలు, పర్యాటకుల బోటు షికార్లతో యలమంచిలి నియోజకవర్గంలోని అచ్యుతాపురం నిరంతరం రద్దీగా కళకళలాడుతోంది. ఏపీఐఐసీ కార్యాలయం కార్యకలాపాలతో పరిశ్రమలకు చెందిన ప్రక్రియలు జోరుగా సాగుతున్నాయి. రాంబిల్లి మండలం వరి పంటలతో కళకళాడుతూ.. ఇలా అన్ని రంగాల్లో నియోజకవర్గం సమతూగుతోంది. అదే విధంగా అచ్యుతాపురం-అనకాపల్లి మార్గం నిత్యం రద్దీగా ఉంటూ పరిశ్రమల వాహనాల కదలికలతో ఈ మార్గం మరింత అభివృద్ధి చెందుతోంది.


సుందరమైన పూడిమడక తీరం


కొండకర్ల ఆవలో ఏర్పాటు చేసిన ఫైబర్ జెట్టీ

రియల్ ఎస్టేట్ రంగంలో 'శ్రీనివాస' హవా


పన్నీరు బాబ్జీ, శ్రీనివాస రియల్ ఎస్టేట్ మేనేజింగ్ పార్టనర్

పాయకరావుపేట: రియల్ ఎస్టేట్ రంగంలో శ్రీనివాస రియల్ ఎస్టేట్ దినదినాభివృద్ధి చెందుతోంది. మధ్య తరగతి కుటుంబాలకు, ఉద్యోగులకు తక్కువ ధరకే, సులభమైన వాయిదా పద్ధతిలో ఇళ్ల స్థలాలు పొందే అవకాశం కల్పిస్తోంది. 1998లో విజయనగరం జిల్లా చీపురుపల్లిలో ప్రారంభించిన శ్రీనివాస రియల్ ఎస్టేట్ వెంచర్స్ విశాఖపట్నం, తూర్పు గోదావరి జిల్లాలకు విస్తరించాయి. ఇప్పటి వరకు 25 వెంచర్లు వేసి సుమారు 15 వేల మందికి ప్లాట్‌లు అందించామని సంస్థ మేనేజింగ్ పార్టనర్ పన్నీరు బాబ్జీ తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రతిష్టాత్మకంగా నక్కపల్లిలో శంకుస్థాపన చేసిన బల్క్ డ్రగ్ పార్క్, మెట్ట అండ్ నిస్సాన్ స్టీల్ ప్లాంట్‌కు అతి చేరువలో కొత్తగా 26వ వెంచర్ వేశామని ఆయన చెప్పారు.

పక్షులను, పర్యావరణాన్ని కాపాడుదాం



పక్షులను కాపాడి పర్యావరణ సమతుల్యానికి బాటలు వేద్దాం. ఈ మేరకు సత్వా నేచురల్స్ స్టోర్‌కు వచ్చే వినియోగదారులకు అవగాహన కల్పించి చైతన్యం తీసుకొస్తున్నాం. సెల్‌ఫోన్ టవర్స్ రేడియేషన్ వల్ల పక్షుల మనుగడకు ముప్పు ఏర్పడింది. అలాగే క్రిమి సంహారక మందులతో పంటలు పండించడంతో ఆ ఆహార గింజలు తిని చిన్నచిన్న కీటకాలు, పక్షులు మృత్యువాత పడుతున్నాయి. నగరీకరణలో భాగంగా చెట్లు నరికి బహుళ అంతస్తుల భవనాలు నిర్మించడంతో పక్షుల గూళ్లు కట్టుకునే నివాస పరిస్థితులు తగ్గిపోయాయి. పక్షులు తమ జీవనాన్ని కొనసాగించే వాతావరణాన్ని కల్పించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. పక్షులకు ఆహారం, నీరు అందించి, ఇంటి ఆవరణలో వరి కంకులు, గూళ్లు అమర్చి పక్షులకు నివాసాన్ని కల్పించాలి. అంతరించిపోతున్న పిచ్చుకలు, పావురాలు, రామచిలుకలు ఇతర పక్షులను కాపాడుకునేలా సత్వా నేచురల్స్ కృషి చేస్తోంది. రైతుల నుంచి వరి కంకులు సేకరించి అదే ధరకు తమ స్టోర్‌కు వచ్చే కస్టమర్లకు అందించి ఈ కార్యక్రమంలో భాగస్వాములవుతున్నాం.

– వి.లక్ష్మీ తేజ, సత్వా నేచురల్స్, సీతమ్మధార(విశ

ప్రజా సేవలో హైమా నేత్రాలయం


డాక్టర్ పీఎస్ఆర్ ప్రసాద్, ఎండీ హైమా నేత్రాలయం

పాయకరావుపేట: నేత్ర వైద్యంతో పాటు ప్రజా సేవకు హైమా నేత్రాలయం అధిక ప్రాధాన్యత నిస్తోందని నేత్రాలయం ఎండీ డాక్టర్ పి.శివరాజ్ ప్రసాద్ తెలిపారు. 2010లో ప్రారంభించిన హైమా నేత్రాలయం ఆధ్వర్యంలో హైమా హెల్పింగ్ హ్యాండ్స్‌ను 2017లో ఏర్పాటు చేశామన్నారు. మండలంలోని గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ, రక్తదాన శిబిరాలు, ఉచిత కంటి ఆపరేషన్‌లు చేయడం, పాఠశాలలకు బెంచ్‌లు వితరణ చేస్తున్నామన్నారు. విద్యార్థులకు మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం కోసం కేజీహెచ్ మానసిక వైద్యుడు నాగరాజుతో అవగాహన కల్పించడం, పర్యావరణ దిశగా ప్రజల్లో అవగాహన కోసం ప్రతి ఏటా మట్టి గణపతి విగ్రహాల పంపిణీ, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు సన్మానాలు, యువత డ్రగ్స్‌కు బానిసలు కాకుండా పోలీసు అధికారులతో తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ప్రసాద్ తెలిపారు. హైమా నేత్రాలయం సేవలకు గాను 2019లో జర్మనీకి చెందిన ఇంటర్నేషనల్ ఫేస్ యూనివర్సిటీ నుంచి డాక్టర్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ పురస్కారం, నీతి అయోగ్ అడ్వయిజర్ ద్వారా డాక్టరేట్ పట్టా అందుకున్నామన్నారు. 2021లో ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ లిబర్టీస్ సోషల్ జస్టిస్ ఢిల్లీలో కేంద్ర మంత్రి సురేష్ ప్రభు, గవర్నర్ ఎ.కె.మిశ్ర నుంచి అవార్డు స్వీకరించినట్టు ఆయన చెప్పారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు దుస్తుల పంపిణీ, వృద్ధాశ్రమాల్లో వృద్ధులకు ఉచిత నేత్ర పరీక్షలు, మందులు, కళ్లజోళ్లు పంపిణీ చేస్తున్నామన్నారు.

జీవనశైలి మార్పుల వల్లే క్యాన్సర్



మహారాణిపేట : జీవన శైలిలో వచ్చిన మార్పులు వల్లే క్యాన్సర్ విజృంభిస్తోంది. కాలుష్య ప్రభావం, అలవాట్లు, వ్యసనాలు, జీవన శైలి, ఆహారపు అలవాట్లు, ధూమపానం, మద్యం వల్ల రోజురోజుకూ క్యాన్సర్ రోగుల సంఖ్య పెరుగుతోంది. ప్రకృతి పరంగా దొరికే ఆహారం లేకపోవడం, అర్బన్‌లో ఎక్కువగా జంక్‌ఫుడ్‌కు అలవాటు పడుతుండడంతో పురుషులు, స్త్రీలు అన్న తేడా లేకుండా అందరూ క్యాన్సర్‌కు గురవుతున్నారు. స్త్రీలలో ఎక్కువగా రొమ్ము, గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ బాధితులు పురుషులు కన్నా ఎక్కువగా ఉన్నారు. తగినంత వ్యాయమం లేకపోవడం, పొగాకు వినియోగం, ఖైనీ, ఆల్కహాల్ వినియోగం వల్ల లక్షలాది మంది క్యాన్సర్ బారిన పడుతున్నారు. వ్యాయమం చేయడం, ఊబకాయాన్ని నివారించడం, జీవన శైలి మార్పులు ద్వారా క్యాన్సర్‌కు అడ్డుకట్ట వేయవచ్చు. భారత ప్రభుత్వ పథకం ఆయుస్మాన్ భారత్, రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ పథకంతో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారందరికీ క్యాన్సర్ సంరక్షణను అందిస్తున్నారు. లంగ్ క్యాన్సర్, ప్రొస్టేట్ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భసంచి ముఖ ద్వార క్యాన్సర్‌ను నయం చేయవచ్చు. తొలి దశలో గుర్తిస్తే ఎలాంటి క్యాన్సర్ అయినా నివారించవచ్చు. క్యాన్సర్ సోకిందని భయపడాల్సిన అవసరం లేదు. సకాలంలో గుర్తించి మందులు వాడి ఎంతో మంది క్యాన్సర్‌ను జయించారు.

– డాక్టర్ బెల్లాల రవిశంకర్, మేనేజింగ్ డైరెక్టర్, ఒమేగా క్యాన్సర్ ఆస్పత్రి

నమ్మకానికి వన్నె తెచ్చిన ధనలక్ష్మి జ్యూయలర్స్

తుని: రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా తుని బులియన్ మార్కెట్‌కు ప్రసిద్ధి. ఇందుకు ఆద్యుడుగా దాడిశెట్టి నరసయ్య నిలిచారు. ఆరు దశాబ్దాలుగా దాడిశెట్టి కుటుంబం బంగారు వ్యాపారంలో తనదైన ముద్ర వేసింది. దాడిశెట్టి నరసయ్య కుమారుడు విష్ణుచక్రం ఆయన కుమారుడు నరసయ్య ధనలక్ష్మి జ్యూయలరీ షోరూం ప్రారంభించిన కొద్ది రోజుల్లోనే ప్రజల మన్ననలు పొందారు. దీంతో పాటు విష్ణుచక్రం రెండో కుమారుడు శ్రీనివాస్ మరో బంగారు షోరూం ఏర్పాటు చేస్తున్నారు. తుని పరిసర ప్రాంతాల ప్రజలకు దాడిశెట్టి నరసయ్య అంటేనే బ్రాండ్. తునిలోని ధనలక్ష్మి జ్యూయలరీ షోరూంలో అందమైన ఆభరణాలు అందుబాటు ధరలో లభిస్తున్నాయి. ప్రస్తుత ట్రెండ్‌కు అనుగుణంగా ఆభరణాలు అందుబాటులోకి తీసుకొచ్చామని నరసయ్య తెలిపారు.

వైద్య సేవల్లో 'రైజింగ్'


అచ్యుతాపురంలో నూతన ప్రారంభించిన రైజ్ కార్పొరేట్ ఆస్పత్రి

అచ్యుతాపురం: పారిశ్రామిక వాడ దినదినాభివృద్ధి చెందుతోంది. పరిశ్రమల హబ్‌గా ఉన్న అచ్యుతాపురంలో పెరిగిన జనాభాకు అనుగుణంగా సదుపాయాలు మెరుగుపడుతున్నాయి. వినోదం, వాణిజ్యంతో పాటు వైద్య సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయి. ప్రభుత్వ వైద్య సేవలతో పాటు ప్రైవేట్ ఆస్పత్రులు కూడా కార్పొరేట్ తరహా చికిత్సలు అందించేందుకు ముందుకు వస్తున్నాయి. అలాంటి వాటిలో ఒకటైన రైజ్ ఆస్పత్రి అచ్యుతాపురంలో అధునాతన వసతులతో అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తోంది. 30 పడకలతో రైజ్ ఆస్పత్రిని కార్పొరేట్ హంగులతో ఏర్పాటు చేశారు. డాక్టర్ వేగి అవినాశ్ నేతృత్వంలో ఆధునిక పరిజ్ఞానంతో కూడిన వైద్య సేవలందించేందుకు వైద్య బృందం అందుబాటులో ఉంది. ఆపరేషన్ థియేటర్, వెంటిలేటర్, ఎక్స్‌రే, సూపర్ స్పెషలిస్టు వైద్యుల పర్యవేక్షణలో 24 గంటల పాటు వైద్య సేవలు అందిస్తున్నారు. ఇంటి వద్దనే బ్లడ్ శాంపిల్స్ సేకరణ కోసం ప్రత్యేక బృందం ఉంది. టీపీఏ ఇన్సూరెన్స్ అందుబాటులో ఉంది. మందులపై 10 శాతం, ల్యాబ్ పరీక్షలపై 20 శాతం డిస్కౌంట్ అందిస్తోంది.

అవసరాన్ని గుర్తించాం..



అచ్యుతాపురం పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందింది. ఇటువంటి ప్రాంతంలో కార్పొరేట్ తరహా వైద్య సేవలు అవసరం. నిత్యం రోడ్డు ప్రమాదాలు, కంపెనీల్లో ప్రమాదాలు జరుగుతున్నప్పుడు రోగులకు, బాధితులకు అండగా ఉండేందుకు నిపుణులైన వైదులను నియమించాం. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వైద్యం అందిస్తున్నాం. డాక్టర్ కోరిబిల్లి హరీష్ కుమార్, డాక్టర్ పీలా నళిని, డాక్టర్ పరిమి మీనాక్షి వంటి ప్రముఖ వైద్యులు మా ఆస్పత్రిలో వైద్య సేవలందిస్తున్నారు.

– డాక్టర్ వేగి అవినాశ్

అధునాతన దంత వైద్యం విజ్జు సొంతం

డాక్టర్ ఎన్‌టీఆర్ వైద్యసేవ ట్రస్ట్‌తో ఉచితంగా అత్యాధునిక సేవలు



యలమంచిలి రూరల్: పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో నెలకొలిన విజ్జు డెంటల్ హాస్పిటల్‌లో అత్యాధునిక దంత వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి. ఒకప్పుడు దంత వైద్యం కోసం యలమంచిలి నుంచి విశాఖపట్నం, అనకాపల్లి, ఇతర ప్రముఖ నగరాలకు వెళ్లాల్సి వచ్చేది. అలాంటి పరిస్థితుల్లో దంత వైద్యుడు పి. సింహాద్రినాయుడు గ్రామీణ ప్రాంత ప్రజలకు దంతవైద్య సేవలు అందుబాటులోకి తేవాలన్న ఆశయంతో 20 ఏళ్ల క్రితం యలమంచిలి ప్రధాన రహదారి పక్కన ఎస్‌బీఐ సమీపంలో ఓ అద్దె భవనంలో దంత వైద్యశాల ప్రారంభించారు. ఆస్పత్రికి వచ్చే వారికి అప్పట్నుంచి నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పట్టణం, చుట్టు పక్కల గ్రామాల ప్రజలకు సింహాద్రినాయుడు హస్తవాసిపై నమ్మకం ఏర్పడింది. క్రమంగా దంత వైద్యం కోసం తన వద్దకు వచ్చే రోగుల సంఖ్య బాగా పెరగడంతో ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద సొంత భవనాన్ని నిర్మించారు. రూట్ కెనాల్, చిగుళ్ల వ్యాధుల చికిత్స, దంతాల మార్పు, గమ్ అండ్ టీత్ వంటి చికిత్సలన్నీ అందజేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే నగదు రహిత దంత వైద్య చికిత్సలు కూడా ఇక్కడ అందుబాటులో ఉండేలా ఆస్పత్రిలో లక్షలాది రూపాయల వ్యయంతో అత్యాధునిక వైద్య పరికరాలను పొందుపరిచారు. దీంతో రోగులు ఇక్కడే దంతాలకు సంబంధించిన అన్ని సమస్యలకు చికిత్స పొందుతున్నారు.

అన్నిరకాల సేవలు అందుబాటులోకి..



నేను యలమంచిలిలో దంత వైద్యం కోసం 2003లో ఆస్పత్రి ప్రారంభించినపుడు ఎలాంటి ఆస్పత్రులు లేవు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లలు దంతవైద్య సమస్యల కోసం ఎంతో ఇబ్బంది పడేవారు. దీనిని గుర్తించి ఇక్కడే అధునాతన దంత వైద్య సేవలు అందుబాటులోకి తెస్తే అందరికీ ప్రయోజనం కలుగుతుందన్న భావనతో ఆస్పత్రిని దశల వారీగా నవీకరించాను. ప్రముఖ నగరాల్లో అందుతున్న దంత వైద్య సేవలన్నీ ఇక్కడ అందించగలుగుతున్నాం. ప్రభుత్వ ఉద్యోగులు, నేవీ, ఆర్మీ, వర్కింగ్ జర్నలిస్టులకు కూడా నగదు రహిత వైద్య సేవలందించే స్థాయికి ఆస్పత్రిని అభివృద్ధి చేయడం వెనుక ఈ ప్రాంత ప్రజల ఆదరాభిమానాలే కారణం. 20 ఏళ్లుగా ఆస్పత్రిని అభివృద్ధి పథంలో నిర్వహించడం వెనుక నా భార్య సునీత అవిశ్రాంత శ్రమ, తోడ్పాటు కూడా ఉంది.

– సింహాద్రినాయుడు, దంత వైద్యుడు, విజ్జు డెంటల్ ఆస్పత్రి యజమాని